रजिस्ट्री सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | बुधवार | ५ दिसम्बार, २००७/११ कार्तिक | खण्ड १४ |
| No. 2 | New Delhi | Wednesday | 5 December, 2007/11 Kartika | Vol. 14 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | బుధవారము | 5 డిశంబర్, 2007/11 కార్తీక | సంపుటము14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 5th December, 2007/11 Kartika, 1929 Sarvajith

The Translations in Telugu of the following namely:-

(1) The Employment Exchanges (Compulsory Notification of Vacancies) Act, 1959 (Act No. 31 of 1959; (2) The Prevention of Seditious Meetings Act, 1911 (Act No. 10 of 1911); (3) The Mussalman Wakf Act, 1923 (Act No. 42 of 1923); (4) The Departmental Inquiries (Enforcement of Attendance of Witnesses and Production of Documents) Act, 1972 (Act No. 18 of 1972); (5) The Authoritative Texts (Central Laws) Act, 1973 (Act No. 50 of 1973); (6) The Government Management of Private Estates Act, 1892 (Act No. 10 of 1892); and (7) The Drugs (Control) Act, 1950 (Act No. 26 of 1950) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959 (1959 లోని 31వ చట్టము); (2) దేశద్రోహ సభల నివారణ చట్టము, 1911 (1911 లోని 10వ చట్టము); (3) ముసల్మాను వక్ఫు చట్టము, 1923 (1923 లోని 42వ చట్టము); (4) శాఖాపరమైన పరిశీలనల (సాక్షులు హాజరగునట్లు, దస్తావేజులు దాఖలగునట్లు చేయు) చట్టము, 1972 (1972 లోని 18వ చట్టము); (5) ప్రాధికార పాఠముల (కేంద్ర శాసనములు) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము); (6) ప్రైవేటు ఎస్టేట్ల ప్రభుత్వ నిర్వహణ చట్టము, 1892 (1892 లోని 10వ చట్టము) మరియు (7) ఓషధుల (నియంత్రణ) చట్టము, 1950 (1950 లోని 26వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959

## (1959 లోని 31వ చట్టము)

(2 సెప్టెంబరు, 1959)

### ఉపాధికల్పనా కేంద్రములకు ఖాళీలను గూర్చి తప్పనిసరిగా అధిసూచించుట కొరకు నిబంధనలు చేయుటకైన చట్టము

భారత గణరాజ్యము యొక్క పదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

1. (1) ఈ చట్టమును, ఉపాధికల్పనా కేంద్రముల (ఖాళీల తప్పనిసరి అధిసూచన) చట్టము, 1959 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది, ఒక రాజ్యములో, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, అట్టి రాజ్యము కొరకు నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును మరియు వేరువేరు రాజ్యముల కొరకు లేక రాజ్యములోని వేరువేరు ప్రాంతముల కొరకు వేరువేరు తేదీలను నియతము చేయవచ్చును.

2. ఈ చట్టములో సందర్భమును బట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఎ) "సముచిత ప్రభుత్వము" అనగా,--

(1) (ఎ) ఏదేని రైల్వే, పెద్ద ఓడరేవు, గని లేదా తైలక్షేత్రము యొక్క ఏదేని స్థాపనకు, లేక

(బి) (i) కేంద్ర ప్రభుత్వమునకు లేదా కేంద్ర ప్రభుత్వ శాఖకు;

(ii) వాటా మూలధనములో యాభై ఒక్క శాతమునకు తక్కువ కాని వాటాలను కేంద్ర ప్రభుత్వము గాని కొంత భాగము కేంద్ర ప్రభుత్వము, కొంత భాగము ఒకటి కంటె ఎక్కువ రాజ్యములు గాని కలిగివున్న కంపెనీకి;

(iii) కేంద్ర చట్టము ద్వారా లేక కేంద్ర చట్టము క్రింద స్థాపించబడి కేంద్ర ప్రభుత్వమునకు చెందిన, దాని నియంత్రణ లేక నిర్వహణలో నున్న (సహకార సంఘముతోసహా) కార్పొరేషనుకు;

చెందిన; దాని నియంత్రణలోనున్న లేక నిర్వహణలోనున్న ఏదేని స్థాపనకు-

సంబంధించి కేంద్ర ప్రభుత్వము అనియు;

(2) ఏదేని ఇతర స్థాపనకు సంబంధించి ఆ ఇతర స్థాపన ఏ రాజ్యము నందున్నదో ఆ రాజ్యప్రభుత్వము అనియు;

అర్థము.

(బి) "ఉద్యోగి" అనగా ఏదేని స్థాపనలో నియమింపబడి, ప్రతిమూల్యము కొరకు పనిచేయు ఎవరేని వ్యక్తి అని అర్థము;

(సి) "నియామకుడు" అనగా ఒక స్థాపనలో ప్రతిమూల్యము కొరకు ఒకరు లేక అంతకంటే ఎక్కువ మంది ఇతర వ్యక్తులను నియమించు ఎవరేని వ్యక్తి అని అర్థము; ఇందు అట్టి స్థాపనలోని ఉద్యోగులపై పర్యవేక్షణ మరియు నియంత్రణను అప్పగింపబడిన ఎవరేని వ్యక్తి చేరియుండును;

(డి) "ఉపాధికల్పనా కేంద్రము" అనగా,

(i) ఉద్యోగులను చేర్చుకొనదలచు వ్యక్తులు;

(ii) ఉద్యోగమును కోరు వ్యక్తులు; మరియు

(iii) ఉద్యోగమును కోరు వ్యక్తులను నియమించదగు ఖాళీలకు;

సంబంధించి, రిజిస్టర్లను నిర్వహించి గాని ఇతర విధముగా గాని సమాచార సేకరణకై మరియు సమాచారమును అందజేయుటకుగాను ప్రభుత్వముచే స్థాపించబడి, నిర్వహించబడు ఏదేని కార్యాలయము లేదా స్థలము అని అర్థము;

(ఇ) "స్థాపన" అనగా-

(ఎ) ఏదేని కార్యాలయము, లేక

(బి) ఏదేని పరిశ్రమ, వ్యాపారము, వర్తకము లేదా ఉపజీవిక సాగించ బడుచున్న ఏదేని స్థలము;

అని అర్థము:

(ఎఫ్) "పబ్లికు సెక్టరు స్థాపన" అనగా,-

(1) ప్రభుత్వము లేక ప్రభుత్వ శాఖకు;

(2) కంపెనీల చట్టము, 1956 (1956 లోని 1వ చట్టము) యొక్క 617వ పరిచ్ఛేదము క్రింద నిర్వచింపబడిన ప్రభుత్వ కంపెనీకి;

(3) కేంద్ర, ప్రొవిన్షియలు, లేదా రాజ్య చట్టము ద్వారా లేక దాని క్రింద స్థాపించబడి, ప్రభుత్వమునకు చెందిన, దాని నియంత్రణ లేక నిర్వహణలోనున్న (సహకార సంఘముతోసహా) కార్పొరేషనుకు;

(4) స్థానిక ప్రాధికార సంస్థకు;

చెందిన, దాని నియంత్రణ లేక నిర్వహణలోనున్న స్థాపన అని అర్థము;

(జి) "ప్రయివేటు సెక్టరు స్థాపన" అనగా పబ్లికు సెక్టరులోని స్థాపన కానట్టిదై, మామూలుగా ఇరవై అయిదు మంది లేక అంతకు ఎక్కువ మందిని ప్రతిమూల్యము కొరకు పనిచేయుటకు నియమించుకొను స్థాపన అని అర్థము;

(హెచ్) "విహిత" అనగా, ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము;

(ఐ) "నైపుణ్యము లేని కార్యాలయపు పని" అనగా ఒక స్థాపనలో ఈ క్రింది ఏవేని వర్గములలోని ఉద్యోగులు చేయు పని అని అర్థము, అవేవనగా:-

(1) దఫ్తరీ;

(2) జమేదారు, ఆర్డర్లీ మరియు ప్యూను;

(3) దుమ్ముదులిపే మనిషి లేక షరాఫ్;

(4) బండిలు లేదా రికార్డులు తెచ్చువాడు;

(5) ఆదేశిక తామీలుకర్త;

(6) వాచ్‌మెన్ (కావలివాడు;)

(7) స్వీపరు (ఊడ్చు వ్యక్తి;)

(8) కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నైపుణ్యము లేని కార్యాలయపు పనిగా ప్రఖ్యానించు ఏదేని మామూలు లేదా నైపుణ్యము లేని పనిచేయు ఎవరేని ఇతర ఉద్యోగులు.

3. (1) ఈ చట్టము,-

కొన్ని ఖాళీలకు సంబంధించి చట్టము వర్తించకుండుట.

(ఎ) వ్యవసాయ లేదా ఫారం మెషినరీ ఆపరేటివ్‌ల ఉద్యోగాలు కానట్టి ప్రయివేటు సెక్టరులోని ఏదేని స్థాపనలోని (ఉద్యానవన కృషితో సహా) వ్యవసాయంలో ఏదేని ఉద్యోగమునకు;

(బి) గృహనిర్మాణ సర్వీసులో ఏదేని ఉద్యోగమునకు;

(సి) మొత్తము కాలము మూడు మాసముల కంటె తక్కువ గల ఏదేని ఉద్యోగమునకు;

(డి) నైపుణ్యంలేని కార్యాలయపు పనిచేయు ఏదేని ఉద్యోగమునకు;

(ఇ) పార్లమెంటు సిబ్బందితో సంబంధము గల ఏదేని ఉద్యోగమునకు;

సంబంధించిన ఖాళీలకు వర్తించదు.

(2) కేంద్ర ప్రభుత్వం, ఈ విషయంలో రాజపత్రములో అధిసూచన ద్వారా ఇతర విధంగా ఆదేశించిననే తప్ప,-

(ఎ) అదే స్థాపనలోని ఏదేని బ్రాంచి యొక్క లేక శాఖ యొక్క మిగులు సిబ్బంది పదోన్నతి ద్వారా లేక విలీనం చేసుకొనుట ద్వారా గాని లేక సంఘ లేక రాజ్య పబ్లిక్ సర్వీసు కమీషనువంటి ఏదేని స్వతంత్ర ఏజెన్సీచే జరుపబడిన పరీక్ష లేక ఇంటర్వ్యూ ఫలితంగా గాని లేక అట్టి ఏజెన్సీ సిఫారసుపై గాని భర్తీచేయ నుద్దేశించిన ఖాళీలకు;

(బి) మాసమునకు అరవై రూపాయల కంటె తక్కువ ప్రతిమూల్యము గల ఉద్యోగంలోని ఖాళీలకు;

సంబంధించి కూడ ఈ చట్టం వర్తించదు.

ఉపాధికల్పనా కేంద్రాలకు ఖాళీలను అధిసూచించుట.

4. (1) ఏదేని రాజ్యం లేదా అందులోని ప్రాంతంలో, ఈ చట్టం ప్రారంభమైన పిమ్మట, ఆ రాజ్యం లేదా ఆ ప్రాంతంలో పబ్లికు సెక్టరులోని ప్రతియొక స్థాపనలోని నియామకుడు, ఆ స్థాపనలో ఏదేని ఉద్యోగములో ఏర్పడిన ఖాళీని దేనిన్నైనను భర్తీచేయడానికి ముందు ఆ ఖాళీని విహితపరచబడునట్టి ఉపాధికల్పనా కేంద్రమునకు అధిసూచించవలెను.

(2) సముచిత ప్రభుత్వం, రాజపత్రములో అధిసూచన ద్వారా, అధిసూచనలో నిర్దిష్టపరచునట్టి తేదీ నుండి, ప్రయివేటు సెక్టరులోని ప్రతియొక స్థాపన లేదా ప్రయివేటు సెక్టరులోని ఏదేని తరగతి లేదా వర్గపు స్థాపనలకు సంబంధించిన ప్రతియొక స్థాపన యొక్క నియామకుడు ఆ స్థాపనలో ఏదేని ఉద్యోగములో ఏర్పడిన ఖాళీని దేనిన్నైనను భర్తీచేయడానికి ముందు ఆ ఖాళీని విహితపరచబడునట్టి ఉపాధికల్పనా కేంద్రమునకు అధిసూచించవలెనని అభ్యర్థించవచ్చును మరియు అటు తరువాత ఆ నియామకుడు అట్టి అభ్యర్థనను పాటించవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దేశించిన ఖాళీలను, ఉపాధికల్పనా కేంద్రములకు అధిసూచించవలసిన రీతి మరియు అట్టి ఖాళీలు ఏర్పడిన లేదా ఏర్పడగల ఉద్యోగ వివరములు, విహితపరచినట్టివిగా ఉండవలెను.

(4) కేవలం ఏవేని ఆ ఉపపరిచ్ఛేదముల క్రింద అట్టి ఖాళీ అధిసూచింపబడినదను మాత్రముననే, ఉపాధికల్పనా కేంద్రము ద్వారా ఏదేని ఖాళీలో ఎవరేని వ్యక్తిని భర్తీ చేయుటకు ఉపపరిచ్ఛేదములు (1) మరియు (2)లలో ఉన్నదేదియు నియామకునిపై ఏదేని బాధ్యతను విధించునదిగా భావించబడరాదు.

విహిత ప్రరూపంలో సమాచారమును, వివరిణులను నియామకుడు సమర్పింపవలసి యుండుట.

5. (1) ఏదేని రాజ్యములో లేదా అందలి ప్రాంతములో ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట, ఆ రాజ్యము లేదా ఆ ప్రాంతపు పబ్లికు సెక్టరులోని ప్రతియొక స్థాపన యొక్క నియామకుడు, ఆ స్థాపనలో ఏర్పడిన లేదా ఏర్పడగల ఖాళీలకు సంబంధించి విహిత సమాచారమును లేదా వివరిణులను విహితపరచు ఉపాధికల్పనా కేంద్రములకు సమర్పించవలెను.

(2) సముచిత ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా, అందులో నిర్దిష్టపరచబడునట్టి తేదీ నుండి ప్రయివేటు సెక్టరులోని ప్రతియొక స్థాపన లేదా ప్రయివేటు సెక్టరులోని ఏదేని తరగతి లేదా వర్గపు స్థాపనలకు సంబంధించిన ప్రతియొక స్థాపన యొక్క నియామకుడు ఆ స్థాపనలో ఏర్పడిన లేదా ఏర్పడగల ఖాళీలకు సంబంధించి విహిత సమాచారమును లేదా వివరిణులను విహితపరచబడునట్టి ఉపాధికల్పనా కేంద్రములకు సమర్పించవలెనని అభ్యర్థించవచ్చును, మరియు నియామకుడు అట్టి అభ్యర్థనను పాటించవలెను.

(3) అట్టి సమాచారము లేదా వివరిణులు ఏ ప్రరూపములో మరియు ఏవి అంతరావధులలో సమర్పించవలసినది, మరియు అందులో ఉండవలసిన వివరములు, విహితపరచినట్టివిగా ఉండవలెను.

రికార్డులు లేదా దస్తావేజులు పరిశీలించు హక్కు.

6. ఈ విషయమున విహితపరచబడునట్టి ప్రభుత్వ అధికారి గాని ఆయనచే వ్రాతమూలకముగా ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిగాని, 5వ పరిచ్ఛేదము క్రింద సమర్పించవలసిన ఏదేని సమాచారమును లేదా వివరిణులను ఎవరేని నియామకుని స్వాధీనంలో గల ఏవేని సంబంధిత రికార్డులను లేదా దస్తావేజులను పరిశీలించుటకు అందుబాటులో ఉండవలెను మరియు అట్టి రికార్డులు లేదా దస్తావేజులు ఉంచినారని తాను విశ్వసించు ఏదేని ఆవరణలో ఏదేని సముచిత వేళలో

ప్రవేశించవచ్చును, సంబంధిత రికార్డులను లేదా దస్తావేజులను తనిఖీచేయవచ్చును లేదా వాటి నకళ్ళను తీసికొనవచ్చును లేదా ఆ పరిచ్ఛేదము క్రింద కావలసిన ఏదేని సమాచారమును పొందుటకు అవసరమైన ఏదేని ప్రశ్నను అడుగవచ్చును.

7. (1) ఎవరేని నియామకుడు, విహితపరచిన ఉపాధికల్పనా కేంద్రములకు 4వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) లేదా ఉపపరిచ్ఛేదము (2)ను ఉల్లంఘించి ఏదేని ఖాళీని అధిసూచించకుండినచో మొదటి అపరాధమునకు అయిదువందల రూపాయల దాక ఉండగల జుర్మానాతోను, మరియు ఆ తరువాతి ప్రతి అపరాధమునకు ఒక వెయ్యి రూపాయల దాకా ఉండగల జుర్మానాతోను శిక్షింపబడవలెను. శాస్తులు.

(2) ఎవరేని వ్యక్తి—

(ఎ) ఏదేని సమాచారమును లేదా వివరణిని సమర్పించవలసి ఉండి,—

(i) అట్టి సమాచారమును లేదా వివరణిని సమర్పించుటకు నిరాకరించినచో లేదా ఉపేక్షించినచో;

(ii) తనకు తప్పుడదని తెలిసియున్న ఏదేని సమాచారమును లేదా వివరణిని సమర్పించినచో లేదా సమర్పించునట్లు చేసినచో; లేదా

(iii) 5వ పరిచ్ఛేదము క్రింద సమర్పించుటకు కావలసిన ఏదేని సమాచారమును పొందుటకై అడిగిన ఏదేని ప్రశ్నకు సమాధానము నిచ్చుటకు నిరాకరించినచో లేదా తప్పుడు సమాధానము నిచ్చినచో; లేదా

(బి) 6వ పరిచ్ఛేదము ద్వారా సంబంధిత రికార్డులను లేదా దస్తావేజులను పరిశీలించుటకు ఒసగబడిన హక్కును లేక అందు ప్రవేశించుటకు ఒసగబడిన హక్కును ఆటంకపరిచినచో;

అతడు మొదటి అపరాధమునకు రెండు వందల యాభై రూపాయల దాకా ఉండగల జుర్మానాతోను, మరియు ఆ తరువాతి ప్రతి అపరాధమునకు అయిదు వందల రూపాయల దాకా ఉండగల జుర్మానాతోను శిక్షింపదగియుండును.

8. ఈ చట్టము క్రింది అపరాధమునకై, ఎట్టి అభియోగమును ఈ విషయమున విహితపరచదగునట్టి ప్రభుత్వ అధికారిచే లేదా ఆ అధికారిచే వ్రాత మూలకముగా ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తిచే లేదా ఆయన మంజూరుతో తప్ప ప్రారంభించరాదు. అపరాధముల సంజ్ఞానము.

9. ఈ చట్టము క్రింద సద్భావముతో చేసిన లేదా చేయనుద్దేశించిన దేనికి గాని, ఎవరేని వ్యక్తిపై ఎట్టి దావా గాని, అభియోగము గాని లేదా ఇతర న్యాయిక చర్యగాని ఉండరాదు. సద్భావముతో తీసుకొన్న చర్యకు రక్షణ.

10. (1) ముందుగా ప్రచురించవలెనను షరతుకు లోబడి, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ప్రత్యేకించియు, పై అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండాను, అట్టి నియమములలో ఈ క్రింది అన్ని లేక వాటిలో ఏవేని విషయముల కొరకు నిబంధనలు చేయవచ్చును, అవేవనగా:-

(ఎ) ఉపాధికల్పనా కేంద్రమునకు లేక కేంద్రములకు ఏ ప్రరూపములో ఏ రీతిలో మరియు ఏ సమయములోపల ఖాళీలను అధిసూచించవలెను మరియు అట్టి ఖాళీలు ఏర్పడిన లేదా ఏర్పడగల ఉద్యోగ వివరములు;

(బి) 5వ పరిచ్ఛేదము క్రింద కోరబడిన సమాచారము లేదా వివరిణులను ఏ ప్రరూపములో ఏ రీతిలో ఏ అంతరావధులలో సమర్పించవలెను మరియు అందుండవలసిన వివరములు;

(సి) 6వ పరిచ్ఛేదము క్రింద దస్తావేజులు పరిశీలించుటకు ఒసగబడిన హక్కును మరియు అందు ప్రవేశించుటకు ఒసగబడిన హక్కును ఏ అధికారులు మరియు ఏ రీతిలో వినియోగించవలెను;

(డి) ఈ చట్టము క్రింద విహితపరచవలసిన లేదా విహితపరచదగు ఏదేని ఇతర విషయము.

(3) ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి నియమము అది చేయబడిన పిమ్మట వీలైనంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో ఉన్న సమయమున మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచబడవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములో గాని రెండు లేక అంతకు ఎక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో, లేక ఆ నియమము చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమైయుండును; అయినప్పటికినీ, ఆ నియమము నందలి ఏదేని అట్టి మార్పు గాని, ఆ నియమపు రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

*****